జర్నలిస్ట్ నిఘా
కలం.. మా బలం..
204 కాకినాడ శనివారం 28 ఏప్రిల్ 2018

# వరప్రసాద్‌కు జెఎన్‌టియుకె చే పిహెచ్‌డి



కాకినాడ రూరల్(నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఏ.వరప్రసాద్ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ అండ్ వేలిడేషన్ ఆఫ్ న్యూ స్పెక్ట్రోస్కోపిక్ అండ్ ఆర్‌పి-హెచ్‌పిఎల్‌సి మెథడ్స్ ఫర్ ఎస్టిమేషన్ ఆఫ్ సెలెక్టడ్ డ్రగ్స్ ఇన్ బల్క్ అండ్ ఫార్ములేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. ఏ.వరప్రసాద్ తన సిద్ధాంత వ్యాసాన్ని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ & ప్రిన్సిపాల్ డా.కె.ఇ.వి.నాగోజి మరియు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డా.వి. గిరిజాశాస్త్రిల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం ఏ.వరప్రసాద్ తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫార్మశీ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# చిన్న వెంకటేశ్వర్లుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఎస్.చిన్న వెంకటేశ్వర్లు సిద్ధాంత వ్యాసం "వేవ్‌లెట్ హైబ్రిడ్ త్రెసోల్డింగ్ అండ్ అడ్జస్టబుల్ విండో ఫంక్షన్స్ ఫర్ స్పీచ్ ఎన్‌హాన్స్‌మెంట్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఎస్.చిన్న వెంకటేశ్వర్లు తన సిద్ధాంత వ్యాసాన్ని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరు పేటలోని గోకుల కృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.ఏ. సుబ్బరామిరెడ్డి మరియు విజయవాడలోని కెఎల్ యూనివర్శిటీ ప్రొ. వైస్ ఛాన్సిలర్ డా.కె.సత్యప్రసాద్ ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం ఎస్.చిన్న వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని